నమస్తే తెలంగాణ
శనివారం 8 ఫిబ్రవరి 2025
SATURDAY, FEBRUARY 8, 2025

# అన్ని వర్గాలకు సముచిత న్యాయం



కొత్తూరులో ఆదర్శ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, జనవరి 7: అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధ్యం చేసిన సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో మాదిగలు ఎమ్మెల్యే శంకర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే హరిజనవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సురేందర్, గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, నాయకులు దేవేందర్, జనార్ధనచారి, ప్రభాకర్, నర్సింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివశంకర్‌గౌడ్, జగన్, జెగన్ పాల్గొన్నారు.

**నాణ్యమైన సేవలు అందించాలి**

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో ఆదర్శ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను రిబ్బన్ కట్‌చేసి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో అర్బన్ బ్యాంకు శాఖను ప్రారంభించంపై యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ మదనగోపాలస్వామి, బ్రాంచ్ మేనేజర్ సురేశ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్, నర్సింహులు, ప్రభాకర్, దయానంద్‌గుప్తా, సురేందర్ శివశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

**బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి గ్రామం నుంచి రాసుమల్ల గూడెం వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బీటీరోడ్డు పనులకు రూ.60లక్షలు, గ్రామంలోని ఎస్సీ వార్డులో సీసీ రోడ్డు పనులకు రూ.7లక్షలను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా షాద్‌నగర్ నుంచి ఈదులపల్లి వరకు 4కిలోమీటర్ల మేర బీటీ రోడ్డుకు రూ.కోటి70లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బాలరాజుగౌడ్, రవి, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

# పేదల భూములు కాపాడండి

మాడ్గుల, ఫిబ్రవరి7: మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన రైతులు, సీపీఎం నాయకులు కలిసి తహసీల్దార్ వినయ్‌సాగర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పేదలకు గత ప్రభుత్వ ఇచ్చిన ప్రభుత్వ సీలింగ్ పట్టా భూములను కొంత మంది నల్లచెరువు గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 99 ఇర్విన్ శివారులో ఉన్న భూమిని కబ్జా చేస్తున్నారని, కబ్జా చేసిన వ్యక్తిపైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. వారి నుంచి భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు జగన్, మాజీ వార్డు సభ్యులు కట్ట జంగయ్య, రామాంజనేయులు, గ్రామస్తులు అంజయ్య, యాదయ్య, మహేశ్, శివ, అచ్చయ్య, అంజయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి అందజేస్తున్న గ్రామస్తులు

# కదిలిన యంత్రాంగం



అధికారులు డ్రైనేజీని శుభ్రం చేయించిన తరువాత..



శుభ్రం చేయక ముందు అధ్వానంగా ఉన్న డ్రైనేజీ (ఫైల్)

### డ్రైనేజీ శుభ్రం చేయించిన అధికారులు

యాచారం, ఫిబ్రవరి7: 'అధ్వానంగా పారిశుధ్యం' అనే శీర్షికన శుక్రవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో 6వ వార్డులో పంచాయతీ కార్యదర్శి తమ సిబ్బందితో వీధులు, రోడ్లు శుభ్రం చేయించారు. రోడ్లపై పారుతున్న మురుగు నీరును శుభ్రం చేయించి, చెత్తా చెదారాన్ని తొలగించారు. ఇండ్ల మధ్యన, రోడ్ల పక్కన బ్లీచింగ్ పౌడర్ చల్లారు. డ్రైనేజీ లీకేజీలను అరికట్టి, స్తంభించిన భూగర్భ డ్రైనేజీకి శాశ్వత మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



### లీకేజీలకు మరమ్మతులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 7: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం చౌరస్తా నుంచి హనుమాన్‌నగర్ కాలనీకి వెళ్లే దారిలో లీకేజీలకు సిబ్బంది మరమ్మతులు చేశారు. తాగునీటి వృథా.. పట్టదా! శీర్షికన 'నమస్తే తెలంగాణ' పత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ సిబ్బంది స్పందించారు. శుక్రవారం లీకేజీలను సరిచేశారు. నీటి వృథాను అడ్డుకున్నారు.



# బీసీల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

### రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజావరప్రసాద్

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 7: బీసీల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజావరప్రసాద్ అన్నారు. పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నిర్వహించిన కులగణ సర్వేను బీసీ మేధావులు వ్యతిరేకిస్తున్నారన్నారు. కులగణన సర్వే పేరుతో అవసరం లేని ప్రశ్నలు అడిగారని, 14నెలలుగా దరఖాస్తుల పేరు చెబుతూ కాలయాపన చేశారన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇప్పటి వరకు అసలు జనాభా పెరుగుతుందా.. తగ్గుతుందా అని ప్రశ్నించారు. కులగణన సర్వేలో సుమారు 30లక్షల బీసీల జనాభా తగ్గించి బీసీలను మోసం చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు ఎన్ని తెచ్చారో చెప్పాలన్నారు. రజక యువతకు పట్టణాల్లో లాండ్రోమెట్స్ ఏర్పాటు చేసేందుకు రూ. 10లక్షలు, రాష్ట్ర వ్యాప్తంగా ధోబి ఘాట్ల ఆధునీకరణకు ప్రతి జిల్లాకు రూ.10కోట్లను 100రోజుల్లో కేటాయిస్తామని ఇప్పటివరకు ఎందుకు చేయలేదన్నారు. కులగణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6నెలలోపే బీసీల రిజర్వేషన్ల ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రతి ఇంటికీ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420హామీలకు సంబంధించి కరపత్రాలను పంచుతామన్నారు. లక్ష ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులు, మహిళలను మహాలక్ష్మి పథకం ఇవ్వలేదన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం నాయకుడు రఘునాయక్ అచ్చంపేట మండలానికి చెందిన వ్యక్తి అని, గత జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. రఘునాయక్ ఇక్కడి స్థానికుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. ఓటు హక్కు ఇక్కడ ఉందా లేదా అచ్చంపేటలో ఉందా అని పశ్నించారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చేప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు రవియాదవ్, శేఖర్, శంకర్, మహమ్మద్ వాహిద్, అశోక్, శ్రీకాంత్, సందీప్, రాజశేఖర్, నవీన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాలలను మోసం చేస్తోంది

కడ్తాల్, ఫిబ్రవరి 7: కాంగ్రెస్ ప్రభుత్వం మాలలను అన్ని విధాలుగా మోసం చేస్తున్నదని మండల మాల మహానాడు నాయకులు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ, శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల మహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా కాంగ్రెస్ సర్కార్ మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించి అన్యాయం చేసిందని విమర్శించారు. వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు భిక్షపతి, రాజు, చెన్నయ్య, యాదయ్య, శేఖర్, బాబులు, మల్లయ్య శ్రీకాంత్, రమేశ్, పాండు, మహేశ్, జంగయ్య, పోచయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి జయంతి




కడ్తాల్: మండల కేంద్రంలో రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కడ్తాల్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతిని మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి నాయకులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చెన్నయ్య, రాజు, పాండు, భిక్షపతి, యాదయ్య, జంగయ్య, మహేశ్, మల్లేశ్, శేఖర్ పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** చేవెళ్ల మండల కేంద్రంలో రామాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం చేవెళ్ల అధ్యక్షుడు ప్రవీణ్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోశాధికారి వినోద్, సంఘం సభ్యులు యాదగిరి, గణేశ్, సంఘం సభ్యులు సత్యయ్య ఉన్నారు.

**ఆమనగల్లులో..**

ఆమనగలు : ఆమనగల్లు మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి అంబేద్కర్ జయంతిని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బుద్ధ చెస్ అకాడమీ అధ్యక్షుడు రమేశ్, వివిధ సంఘాల నాయకులు వెంకటాపురం శివ, సుదర్శన్, ధన్నారం బాలు, యాదగిరి, మహేశ్ ఉన్నారు.




ఆమనగల్లులో రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు



చేవెళ్లటౌన్: రమాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

# పంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తాం

కడ్తాల్, ఫిబ్రవరి 7: కాంగ్రెస్ ప్రభుత్వం గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించకపోతే, త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని మండల సాధన సమితి నాయకులు హెచ్చరించారు. తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని తెలిపారు. లేకుంటే పంచాయతీ కార్యాలయాలకు తాళాలు వేసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు, గ్రామస్తులు


# బడ్జెట్‌తో పేదలు, కార్మికులకు నిరాశ

కడ్తాల్, ఫిబ్రవరి 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని సీఐటీయూ ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్.. పేదలు, కార్మికులను నిరాశ పరిచిందని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్య రంగాలకు ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండలాధ్యక్షురాలు లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి, ఆశ వర్కర్ల సంఘం మండల నాయకురాలు సబిత, హమాలీ సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు మల్లేశ్, శ్రీను, మోహన్, శేఖర్, వెంకటేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య

# 28వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



దీక్షలో పాల్గొన్న భూ బాధితులు

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 7 : శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల తండా శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిలాదాఖల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 28వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తమకు సంబంధించిన 80 ఎకరాల బిలాదాఖల భూములను అన్యాయంగా ఆక్రమించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. దీక్షలో పి.లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్, రెడ్డి, గోపి, సోనిబాయి, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్‌ఎస్ నాయకుడు రాజు, తండా వాసులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ బోర్డు సభ్యుడు మాణిక్యరెడ్డి

# సీసీ రోడ్డు పనుల పరిశీలన

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 7 : చేవెళ్ల మండల పరిధి దేవునిఎర్రవల్లి గ్రామంలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్, హైదరాబాద్ బీఎస్‌ఎన్‌ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్యరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాణిక్యరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో దాదాపు సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశామని, మిగిలిన పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. అనంతరం రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట గ్రామస్తులు ఎదిరె శ్రీశైలం తదితరులు ఉన్నారు.




నోటు పుస్తకాలు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ నేతలు

# నోటు పుస్తకాలు అందజేత

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 7: ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న పేద విద్యార్థుల అభ్యున్నతికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ అన్నారు. చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాలలో చదువున్న పేద విద్యార్థులకు లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేశారు. అనంతరం సంస్థ చైర్మన్ కౌముది నాగరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామన్నారు. 800 నోటు పుస్తకాలు, 170 స్టేషనరీ కిట్లను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులకు పుస్తె మెట్టెలు అందజేస్తున్న సత్యనారాయణ

# పుస్తె మెట్టెలు బహూకరణ

కొత్తూరు, జనవరి 7: మండల పరిధిలోని ఎస్‌బీపల్లి గ్రామానికి చెందిన దండు రాములు కుమారుడు శేఖర్ వివాహం జరుగనుండగా, ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ నాయుకుడు ఎమ్మె సత్యనారాయణ పుస్తె మెట్టెలు అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు పాండు, కృష్ణయ్య, వెంకటయ్య, తిరుపతయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు ఉన్నారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

కడ్తాల్, ఫిబ్రవరి 7: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదువాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ సభ్యుడు చేగూరి వెంకటేశ్ సమకూర్చిన నోట్‌బుక్స్, ఇతర సామగ్రిని స్థానిక నాయకులతో కలిసి ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, లియో క్లబ్ అధ్యక్షుడు తరుణ్, క్లబ్ సభ్యులు బీచ్యానాయక్, వెంకటేశ్, శ్రీను, మహేశ్, రాజేశ్, రమేశ్, లక్ష్మయ్య, జంగారెడ్డి, జహంగీర్‌బాబా, సత్యంయాదవ్, రామచందర్‌నాయక్, భిక్షపతి, రవి, శ్రీకాంత్, జగన్, భరత్ భూషణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆమనగలు, ఫిబ్రవరి 7: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు విమల, జ్యోతి, కవిత, కీర్తి, శాంభవి, పద్మ, సంతోషి లక్ష్మి, సునిత, అస్మ, స్వాతి పాల్గొన్నారు.

# యంత్ర మేళాను సద్వినియోగం చేసుకోండి

కేశంపేట, ఫిబ్రవరి 07: రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న యంత్ర మేళాను కేశంపేట మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారిణి శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వరకు జరిగే యంత్ర మేళాలో అగ్రి పరిశ్రమ ఉత్పత్తులు, సేవలను ఆయా స్టాల్స్‌లో ప్రదర్శించడం జరుగుతుందని, యంత్రాల వినియోగంపై మేళాలో రైతులకు అర్థమయ్యే రీతిలో నిర్వాహకులు వివరిస్తారని, తమకు అవసరమైన యంత్రాలపై రైతులు పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.